తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, మే 12, 2025 | సంపుటి-1 సంచిక- 151 పేజీలు - 10
The Largest Readers Local Digital Daily

# ప్రభుత్వ పాఠశాలలు ఉజ్వల భవితకు బాటలు



- నైపుణ్యం గల ఉపాధ్యాయులతో బోధన
- ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు ర్యాలీ
- ప్రజలకు చైతన్యం కలిగించేందుకు సమావేశాలు
- ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రచారం

వివరాలు 2లో



**గుమ్మడిదల, సిరి న్యూస్**

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సర్కారు పాఠశాలలో విద్యను అందిస్తామని ఉపాధ్యాయులు ప్రచారం చేస్తున్నారు. ర్యాలీలు తీస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్య పరుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలలో నైపుణ్యం గల ఉపాధ్యాయులతో మంచి చదువు చెప్తామని ఇంటింటికి తిరుగుతూ తమ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కోరుతున్నారు. ప్రైవేట్ లో చేరిస్తే డబ్బులు వృధా కావడమే తప్ప మిగిలేది ఏమి ఉండదని ఉపాధ్యాయులు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాలలో ర్యాలీలు తీశారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం నాటికి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో, అకుంఠిత దీక్షతో ప్రచారాన్ని సాగిస్తున్నారు.

# ప్లాస్టిక్ నిషేధం జరిగేనా?



4



- విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం
- యధావిధిగా కొనసాగుతున్న ప్లాస్టిక్ కవర్ల వినియోగం

**మెదక్ టౌన్ మే 11 (సిరి న్యూస్)**

ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చాలని అందుకోసం అధికారులంతా కృషి చేయాలని గతేడాది కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. ముందుగా కలెక్టరేట్ నుంచి ప్రారంభించాలని సూచించారు. అయితే మూడు నెలల పాటు ప్లాస్టిక్ నిషేధం పక్కగా కొనసాగింది. మళ్లీ వాటర్ బాటిల్ వినియోగంతో పాటు క్యాంటీన్ లో ప్లాస్టిక్ కవర్లు, పేపర్ ప్లేట్లు వినియోగం యధేచ్చగా కొనసాగుతుంది. అలాగే జిల్లా కేంద్రంలో హోటల్లు, స్వీట్ హౌస్ లు, చిన్నచిన్న కిరణం షాపులు, కూరగాయలు, పండ్ల వ్యాపారులు సైతం ప్రమాదకరమైన ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నారు. అలాగే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యాని, చాయి సెంటర్లు నిర్వాహకులు ప్లాస్టిక్ కవర్లోనే వేడివేడి పదార్థాలు వేసి ఇస్తున్నారు. బిర్యానీ హోటల్స్, టిఫిన్ సెంటర్లు మరియు ఫంక్షన్ హాల్ లో పేపర్ ప్లేట్లు విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు.



3

# అమ్మవారి చెంత అంధకారం..!

- ఏడుపాయల్లో వెలగని విద్యుత్ దీపాలు
- చీకట్లోనే భక్తుల పాట్లు
- ఈవో బదిలీ..పట్టించుకోని ఆలయ సిబ్బంది
- చెల్మకుంట ప్రాంతంలో చీకట్లోనే భక్తుల ఆవాసం

## తుర్కపల్లి జాతరలో ఆకట్టుకున్న బండ్ల ప్రదర్శన

3



4

# ఘనంగా మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవం

**కౌడిపల్లి మే 12 సిరి న్యూస్:** మల్లికార్జున స్వామి రేణుకా మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలుగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు ఆదివారం మండల పరిధిలోని రైలాపూర్ శివారులో శమీర్ పెట్ నర్సింగరావు ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం యొక్క 17వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం స్వామి వారి లగ్నం అగ్నిగుండాలు, బండ్ల ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.